విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
మంగళవారం 16 జులై 2024
8 పేజీలు

ఇసుక కొరత తీర్చండి : సీపీఐ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్షేత్ర స్థాయిలో నెలకొన్న ఇసుక కొరత తీర్చాలని సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమ వారం నియోజ కవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇసుక కొరత వలన భవన నిర్మాణ రంగం

2

నేడు పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర-తిరుపతి: మొహరం పండుగను పురస్కరించుకుని మంగళ వారం అన్ని యాజమాన్య పాఠశాల లకు ఐచ్ఛిక సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇది గమినించి సెలవు ప్రకటించాలని ఆయన ఆదేశించారు.

విద్యార్థులకు...

మెరుగైన వైద్యం అందించాలి

- విద్యార్థులను పరామర్శించిన మంత్రి , కలెక్టర్

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి వీరాంజనేయులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, పాశిం సునీల్ కుమార్ పరామర్శించారు .మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి డాక్టర్లను ఆదేశించారు.నాయుడుపేట గురుకుల పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు 30 మంది విద్యార్థులను గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు.

2లో, లోపలి పేజీల్లో, మెయిన్‌లో

మెరుగైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి) విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయులు,తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పరామర్శించారు. జరిగిన సంఘటనను విద్యార్థుల నుండి మంత్రి అడిగి తెలుసుకున్నారు వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మంత్రి వీరాంజనేయులు మాట్లాడుతూ. నాయుడుపేట గురుకుల పాఠశాలలో కలుషితమైన ఆహారం తీసుకోవడంతో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని సంఘటన తెలిసిన వెంటనే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందిస్తు న్నామని పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి జాయింట్ కలెక్టర్ తో కమిటీ వేస్తున్నామని విచారణ జరిపించి నివేదిక ఆధారంగా దీనికి కారణమైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ అస్వస్థతకు గురైన విద్యార్థులను నాయుడుపేట, సూళ్లూరుపేట గూడూరు మరియు నెల్లూరులో చికిత్స అందిస్తున్నామని పాఠశాలలో కొన్ని సమస్యలు గుర్తించామని వాటిని త్వరలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు .ఇటీవల పలు గురుకుల పాఠశాలలో అనేక సంఘటనలు జరిగాయని విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఇసుక కొరత తీర్చండి : సీపీఐ

(మొదటి పేజీ తరువాయి) కుదేలవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వలన పేదలకు ఇసుక అందుబాటులో లేకుండా పోతోందన్నారు. ఎన్డీయే కూటమి అమల్లోకి తెచ్చిన ఉచిత ఇసుక విధానం స్వాగతిస్తున్నట్లు మురళి చెప్పారు. వైసీపీ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ3 వేల నుంచి రూ.4వేలు వరకు వసూలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇసుక ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారన్నారు. 32 రోజులు గడిచినా ఇసుక ఉచితంగా అందించిన దాఖలాలు లేవన్నారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ రంగంతో పాటు 36 అనుబంధ రంగాల కార్మికులు పనుల్లేక పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పేదలకు ఉచిత ఇసుక అందించేందుకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని మురళి కోరారు. ఇక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలన్నారు. అలాగే గత మిఛౌంగ్ తుపానులో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు కర్మాగారం, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3వేల పంపిణీతో సమస్య పరిష్కారం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి సమీపంలో శ్రీసిటీతో పాటు రేణిగుంట విమానాశ్రయం వద్ద ఉన్న అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు అవకాశం కల్పించలేదన్నారు. కలెక్టర్లు, ఎమ్మెల్యే చొరవచూపి పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్వీపర్స్ నూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేసే శానిటేషన్ వర్కర్స్ ను కూడా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ సమస్య స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇక ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ సర్వసభ్య సమావేశానికి పార్టీ సభ్యులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఇతర రాజకీయ పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగిస్తున్నట్లు మురళి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజన్, వైయస్ మణి, పట్టణ కార్యదర్శి గోపి, సీపీఐ మండల కార్యదర్శులు శివకుమార్, మోహన్ రెడ్డి, శీను, మల్లిఖార్జున, లాజర్, రాజయ్య, మణి, చంద్రయ్య, హరి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీ సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లాకు నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన సుబ్బ రాయుడు ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, కార్యకర్తలతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చుము అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ అధికారిగా పేరుపొందిన సుబ్బారాయుడు తిరుపతి జిల్లా ఎస్పీగా రావడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే నాని అన్నారు. సుబ్బారాయుడు ఆధ్వర్యంలో శాంతిభద్రతలు ఎంతో చక్కగా అమలు కాగలవని నాని ఆశా భావం వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ రవాణా, వ్యాపారంపై ఉక్కు పాదం మోపాలని ఎస్పీని కోరారు. సార్వత్రికల ఎన్నికలకు ముందు,అనంతరం చంద్రగిరి నియోజకవర్గంలో చోటు చేసుకున్న పలు విషయాలను ఎస్పీకి వివరించారు. అప్పట్లోని పోలీసు అధికారులు అధికార పార్టీ ఒత్తిడితో టిడిపి కార్యకర్తల పైన సామాన్య ప్రజల పైన పలు అక్రమ కేసులు బనాయించారని ఎస్పీకి వివరించారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు తాము పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్క ఫిర్యాదుకు జవాబుదారిగా వుండాలి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో నెలకొన్న సమస్యలపై, ప్రజల నుండి వస్తున్న ప్రతి ఒక్క పిర్యాధులపై అధికారులు జవాబుదారిగా వుండాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ శ్రీనివాససేతుపైనే కాకుండా క్రింది భాగంలో వేయాల్సిన రోడ్లను, బ్యూటిఫికేషన్ పనులను ఆఫ్కాన్ సంస్థ ఇంకా పూర్తి చేయాలేదని, గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పనులపై విచారణ చేయాలని, తాను ఇంతకు మునుపే తెలియజేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా 19వ డివిజన్ కార్పొరేటర్ ఆరణి సంధ్య వినతిపత్రం ఇస్తూ ఎమ్మార్వో ఆఫీస్, జి.ఎస్.టి ఆఫీస్, ఏ.ఆర్ పోలీస్ గ్రౌండ్, భాస్యం ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు పూర్తిగా పాడైనాయని, పరిశీలించి కొత్తగా నిర్మించాలన్నారు. 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి వినతిపత్రం ఇస్తూ ఆర్.సి రోడ్డు నందు రైల్వే బ్రిడ్జ్ వద్ద రోడ్డు నిర్మాణం, మంచినీళ్ళగుంట ప్రక్షాళన చేయాలని, కర్మకాండలు జరుపుకునేందుకు నూతన భవనం నిర్మించాలని, 25వ డివిజన్లో సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. 31వ డివిజన్ కార్పొరేటర్ సి.కె.రేవతి వినతిపత్రం ఇస్తూ చిన్న బజారు వీధి, జ్యోతి థియేటర్ సర్కిల్, బొమ్మగుంట, ఐ.ఎస్. మహల్ సర్కిల్ ప్రాంతాల్లో కాలువలు పూర్తిగా పాడైపోయాయని తెలుపగా అన్ని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని కమిషనర్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. తిరుపతి టిడిపి నగర కమిటి అధ్యక్షుడు శంకర్ నారా యణ తన పిర్యాధులో అలిపిరి మెట్ల మార్గం, పుట్ పాత్ లు ఆక్రమించుకొని వ్యాపారాలు చేయడం వలన పాదాచారులకు ఇబ్బందులుగా వున్నాయని తెలపడం జరిగింది. ఇతర పిర్యాధుల్లో ముఖ్యంగా క్రైం స్టేషన్ ప్రక్కన రోడ్డు నందు ఎనుములను మేపడం వలన అసౌకర్యంగా వుందని, చేపల మార్కెట్ వలన చుట్టు ప్రక్కల ప్రాం తాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పాడైపోయాయని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరి ంటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రా మిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, మేనే జర్ చిట్టిబాబు, డిఈలు, సూపరింటెండ్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పాలకుల కర్తవ్యం

ప్రజల శ్రేయస్సును గాలికొదిలిన నాటి పాలకులు

ఆక్రమించిన కాలువలను గుర్తించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ప్రజా సంక్షేమమే పాలకుల కర్తవ్యమని, అలాంటి కర్తవ్యాన్ని మరిచితే ప్రజలు సమస్యల సుడిగుండంలో కొట్టి మిట్టాడక తప్పదు, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అటువంటి తప్పులను నేను చేయను, సహకరించను అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామాన్ని గ్రామ ప్రజల కోరిక మేరకు సోమవారం ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బురదమయంగా అయిన తుమ్మల గుంట పంచా యతీలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే నాని అధికారులతో కలిసి సందర్శించారు. తుమ్మలగుంట గ్రామానికి ఆనుకుని ఉన్న చెరువు ప్రస్తుత పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. చెరువుకు వచ్చే వరద కాలవలు ,చెరువు నుండి దిగు ప్రాంతానికి వెళ్లే పంట కాలువలు, మరవ కాలువలు పూర్తిగా ఆక్రమణకు గురైనట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. కాలవల ఆక్రమణ మూలంగా 2021లో సంభవించిన వరద సమయంలో పలు లోతట్టు ప్రాంతాలు కాలనీలు పూర్తిగా నీటిమయం అయ్యాయని పలువురు నాని ముందు వాపోయారు. ఈ సంవత్సరం ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయని తిరిగి 2021 నాటి పరిస్థితి ఏర్పడక ముందే కాలువలను గుర్తించి ఆక్రమణల నుంచి కాపాడి యథాస్థితిన నీరు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. తుమ్మలగుంట ప్రజలు గత పాలకులు స్వార్థ పూరితంగా ప్రవర్తించి పేదలైన తమకు ఇబ్బందులు సృష్టించారని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలిపెట్టి నాటి పాలకులు స్థానిక ప్రజల పైన పగ పట్టారని ఇక్కడ పరిస్థితిని బట్టి చూస్తే అర్థమవుతుందన్నారు. పూర్వం మన దేశం పైన దండయాత్ర చేసి ఆక్రమించుకున్న పరదేశి రాజులు బ్రిటిష్ వారు కూడా ప్రజల అవసరాల కోసం చెరువులు కాలువలు తొవ్వించారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కారం చేయటం మనందరి కర్తవ్యమని ప్రతి ఒక్కరు గుర్తు ఎరగాలన్నారు. చెరువు కాలువలను పరిశీలించి ఎక్కడెక్కడ ఆక్రమణకు గురి అయ్యాయో గుర్తించి వాటిని పూర్వ స్థితికి తీసుకొని రావాలన్నారు. వర్షాలు తీవ్ర రూపం దాల్చకముందే కాలవల ఆక్రమణలను తొలగించాలని వర్షపు నీరు ఆవాస ప్రాంతాలలో నిలువ ఉండకుండా చూడాలని ఇందుకోసం వెంట వెంటనే నివేదికలు తయారుచేసి తనకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలగుంట పెద్ద సంఖ్యలో పంచాయితీ పరిధిలోని ప్రజలు , అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర - యర్రావారిపాలెం : తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి మేదరమిట్ట కు చెందిన మహేష్ వయస్సు 28 సంవత్సరాలు విద్యుత్ షాక్ తగిలిమరణించడం జరిగింది. ఇంటిదగ్గర మీటర్లోకి తీసిన విద్యుత్ వైరు తెగి గేటు పై పడటంతో మహేష్ గుర్తించకుండా గేటును తాకడం వలన ప్రమాదం జరిగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి అమ్మ నాన్న ఉన్నారు, వయసుకు వచ్చిన కుమారుడు మరణించడం తో కన్నీరు మున్నీరు అవుతు న్నారు. తమను పోషిస్తాడు అనుకున్న కుమారుడు మరణించడం తో వారి బాధ వర్ణనాతీతం. నిరుపేద కుటుంబం కావడం తో ప్రభుత్వం తరుపున సహాయం చేస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

వర్షం పడితే చిత్తడే చిత్తడి..

నెలబల్లిలో బురదమయంగా వీధులు

రాత్రివేళల్లో దోమల బెడద - పట్టించుకోని సంబంధిత అధికారులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామం సమీపంలో ఉన్న బిసి కాలనీ,బంగ్లామిట్ట ,తదితర ప్రాంతాలల్లో ఉన్న ప్రధాన వీధులు బురదమయంగా దర్శిస్తున్నాయి.ఈ గ్రామంలోని వీధులల్లో చినుకు పడితే ఈ వర్షపు నీరు వీధులోని గుంటల్లో చేరి చిత్త చిత్తగా ఉన్నాయి.నెలబల్లి గ్రామంలో ఈ గుంటల్లో వర్షపు నీరుచేరి దోమలచేరిరాత్రి వేళాలల్లో వీరస్వైరం చేస్తున్నాయిని గ్రామస్థులు వాపోతున్నారు.ఇప్పటికైనాసంబందితఅధికారులుపట్టించుకోవాలనిపలువురుకోరుతున్నారు.

ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు

విశాలాంధ్ర - గూడూరు: ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిఐటియు జి ల్లా ఉపాధ్యక్షులు వంద వాసి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వంద వాసి నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుక ను అధిక ధరలతో విక్రయించి సామాన్య ప్రజలపై భారం మోపిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తానని , నేడు రవాణా , మైంటైన్స్ చార్జీల పేరుతో ఇసుకను అధిక ధరకు విక్రయిస్తున్నారు అని ఏద్దేవా చేశారు. ఇసుక వలన భవన నిర్మాణ రంగం దెబ్బతిని పోయిందన్నారు. భవన నిర్మాణ రంగం పై పనిచేసే కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు.గూడూరు నియోజ కవర్గంలో దగ్గర్లో ఉన్న ఇసుక రీచ్ లను పరిశీలించి ఇసుకను ప్రభుత్వం ప్రజలకు త్వరిత గతిన సరఫరా చేయాలన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం నాయకులు పుట్టా శంకరయ్య, గూడూరు సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సి. ఐ.టి.యు పట్టణకార్యదర్శి సురేష్ , సిఐటి.యు డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, అడపాల ప్రసాద్,అటో యూనియన్ నాయకులు బి.వి.రమణయ్య, బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత డాబాహౌస్ కూల్చివేత

అర్ధరాత్రి సమయంలో ముఖాలకు మంకీ క్యాప్‌లు వేసుకొని వచ్చిన దుండగులు

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి పీలేరు రహదారి ఏ రంగంపేట సమీపం నారాయణ కళాశాలకు సమీపంలో గల వైసిపి నేత ప్రవీణ్ కుమార్ కు చెందిన డాబా హౌస్ ను ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ముఖాలకు మంకీ క్యాప్ వేసుకుని జెసిబితో కూల్చివేశారు. మొదటగా డాబాలో పనిచేసే ఉత్తరాది రాష్ట్రాల కు చెందిన వంట తయారీ సిబ్బందిపై దాడిచేసి ఆపై జెసిబి తో దాబా గోడలు, రేకులతో నిర్మించిన గదులు కూల్చివేశారు.డాబాలో రికార్డింగ్ అవుతున్న సీసీ కెమెరాలు ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ ను దుండగులు తమ వెంట తీసుకెళ్లారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి మండలం అనంత గురప్పగారిపల్లి పోలింగ్ బూత్ కు వైసీపీ తరపున ఏజెంట్ గా ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు. రాజకీయ కక్షతోనే తెలుగుదేశం వారు తన డబా కూల్చివేశారంటున్న దాబా యజమాని ప్రవీణ్ కుమార్. ఓ రైతు దగ్గర పట్టాభూమిని లీజుకు తీసుకుని దాబా ఏర్పాటు చేసుకున్నట్లు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బ్రతుకు దెరువు పోయిందన్న ఆవేదనతో కన్నీరు పెట్టుకున్న ప్రవీణ్ కుమార్ కుటుంబీకులు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి లక్ష్మీ, ఆయన సోదరుడు రఘునాథ రెడ్డి లు ఘటనా స్థలానికి వెళ్లి బాధితులకు పరామర్శించారు.

గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలి

- విద్యార్థులను పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి.పి. ఐ నాయకులు పేర్కొన్నారు. నాయుడు పేటలో కలుషితమైన ఆహారం తిని అనేక మంది విద్యార్థుల అస్వస్థకు గురయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టల్ లో మాలిక వసతులు ఏర్పాటు చేయాలని గూడూరు సిపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా డిమాండ్ చేశారు.గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులను సిపిఐ పరామర్శించారు .ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి,పట్టణ కార్యదర్శి శశి , కాలేషా మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్ లో సరైన వసతులు లేవని ప్రభుత్వాలు ఎన్ని మారిన వసతులు సమకూరడం లేదని అన్నారు. కలుషితమైన ఆహారం తిని పిల్లలు అనారోగ్యానికి గురయ్యారని ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్స్ లో సరైన వసతులు ఏర్పాటు చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపి ఐ నియోజక వర్గకార్యదర్శి శశి రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్‌కుమార్ , పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు చంద్రయ్య నారాయణ, , రైతు సంఘం నాయకులువిజయ్, కోటయ్య , యాకోబు తదితరులు పాల్గొన్నారు..

బొజ్జల బృందమ్మ పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పేరుతో మోసం చేయడానికి సైబర్ నేరుగాళ్లు కొందరు కుట్ర చేశారు. బొజ్జల బృందమ్మ పేరుతో నకిలీ ఇన్ స్టా గ్రామ్ ఖాతా సృష్టించి డబ్బు అడగడం మొదలు పెట్టారు. బొజ్జల బృందమ్మ పేరుతో కొందరిని డబ్బు కూడా అడిగారు. ఈ విషయం బొజ్జల బృందమ్మ దృష్టికి రావడంతో ఆమె వెంటనే అప్రమత్తమయ్యారు. సైబర్ నేరగాళ్లు తన పేరుతో నకిలీ ఖాతా సృష్టిం చారని... తన పేరుతో ఎవరు డబ్బు అడిగినా ఇవ్వొద్దంటూ బొజ్జల బృం దమ్మ సామాజిక మాధ్యమాల ద్వారా తన అభిమానులకు ఆమె విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్లు ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతుండటం చర్చనీయాంశంగా మారింది.

ఏర్పేడు దుర్ఘటనపై స్పందించిన రవాణా శాఖా మంత్రి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం ఆముదూరు క్రాస్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన దుర్ఘటనపై రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ప్రమాదం గురించి రీజనల్ జేటీసీ బసిరెడ్డి ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి... జరగడానికి గల కారణాలను తెలపాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల ప్రకారం జేటీసీ బసిరెడ్డి, శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడు ప్రమాద స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ ప్రమాదం గురించి రీజనల్ జేటీసీ బసిరెడ్డి మాట్లాడుతూ... డ్రైవరు అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన ప్రమాదం జరిగినట్లు తెలుస్తోందన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి విజయవాడ నుంచి ఈ ప్రమాదాన్ని గురించి విచారించారన్నారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారన్నారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ... అతి వేగంగా వాహనాలు నడపడం, రహదారి నియమాలు పాటించక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహన డ్రైవర్లు వాహనము నడిపేటప్పుడు రహదారి నియమ నిభందనలు పాటించాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వేడుకగా పీర్లు ఊరేగింపు

ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన బొజ్జల రిషిత రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిపానకల్ దర్గా వీధిలో హజరత్ జిమ్లేష పీర్ దర్గా వద్ద పీర్లు ఊరేగింపు కార్యక్రమం వేడుకగా జరిగింది. శ్రీకాళహస్తిపానకల్ దర్గా వీధిలో హజరత్ జిమ్లేష పీర్ దర్గా వద్ద సాంప్రదాయంగా వస్తున్న పీర్ల పండుగ లో భాగంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పీర్లు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫాతిహా పూజలు చేసి స్వామివారికి నైవేద్యంగా పానకం షర్బత్, దర్గాలో చాదర్ సమర్పించారు. అనంతరం రిషితరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ పీర్లు ను దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మతసామస్యానికి ప్రతీకగా ఇక్కడ అందరూ కలిసి మెలిసి ఉండడం చూస్తుంటే చాలా సంతోషం కలుగుతుందన్నారు. అలాగే ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. తదుపరి అక్కడ ఉన్న భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు దర్గా సయ్యద్ బాబా ఫరీద్ వారి ఆధ్వర్యంలో దర్గా ఉరుసు కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, కన్వీనర్స్ ఎంఎస్ జమ్రుద్ బాదుషా, గరికపాటి రమేష్ బాబు, గుమ్మల్ల రాజేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షాకీర్ అలీ, బిసి సెల్ అధ్యక్షులు, 32 వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులు రెడ్డి, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ షఫీ, రేణుక దేవి, సుమతి, 32వ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ షఫీ, రూకేష్ కుమారి, షేక్ ఖాదర్, షేక్ అస్మత్, మహమ్మద్ అన్సర్ కాలేశా, మధు రెడ్డి, ది స్కూల్ భావజాన్ రహీం ఖాన్, తిరుపతి ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు షేక్ జిమ్లేష, షాహి అమీన్, కుప్పారావు, ఉదయ భాస్కర్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించండి

- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగనీయొద్దు
- ఆదర్శ పాఠశాల వసతి గృహ తనిఖీల్లో తహశీల్దార్ బాలకిషన్

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తహశీల్దార్ బాలకృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాల వసతి గృహంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అక్కడి గదులు, మరుగుదొడ్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్యం తదితర అంశాలను పరిశీలించారు. సిబ్బందితో పలు విషయాలపై చర్చించారు. నాణ్యత ప్రమాణాలతో విద్యార్థుల కు భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాగునీరు, పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు.

ముక్కంటి ఆలయ సిబ్బంది నిజాయితీ

భక్తుడు పోగొట్టుకున్న నగదు అప్పగింత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి విచ్చేసి ఓ భక్తుడు పోగొట్టుకున్న నగదు, లగేజీ సంచిని ఆలయ, ఎస్పీఎఫ్ సిబ్బంది అప్పగించి తమ నిజాయితీ చాటుకున్న సంఘటన సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా ఎర్రగట్టుపల్లెకు చెందిన పిట్టల శ్రీకాంత్ అనే భక్తుడు శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి వచ్చాడు. ఆలయ ప్రాంగణంలో లగేజీ సంచి పొరబాటున పోగొట్టుకున్నాడు. ఆలయ సిబ్బంది లగేజీ సంచిని గుర్తించి ఎస్పీ ఎఫ్ వారికి అందజేశారు. వారు మైక్ లో ప్రకటన చేయించారు. మైక్ అనౌన్స్మెంట్ విన్న భక్తుడు ఎస్పీఎఫ్ సిబ్బంది దగ్గరకు వచ్చి తమ వివరాలను తెలిపాడు. ఆయన పోగొట్టుకున్నసంచి, అందులో ఉన్న రూ.13వేలు నగదును పిట్టల శ్రీ కాంత్ కు ఎస్పీఎఫ్ సిబ్బంది వారు అందజేశారు.

అతిసారపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం అతిసారపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ నాగేంద్ర మాట్లాడుతూ... విద్యా ర్థులు, గ్రామస్తులు చేతి వేళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. మలవిసర్జనకు బహిర్భూమికి వెళ్లరాదన్నారు. కలుషితమైన ఆహార పదార్థాలు, తాగు నీరు వాడరాదన్నారు. అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం, ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా వర్కర్ దుర్గ, అంగన్వాడీ కార్యకర్త మోహన రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో ఆణిముత్యం కె.వి.గోపాలకృష్ణ

- సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ
- సుందర మయంగా తాసిల్దార్ కార్యాలయం
- అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: రాష్ట్ర ఎన్నికల సమయంలో సమస్యాత్మక ప్రాంతాలలో సమర్థవంతంగా పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా సాగేలా పనితీరు కనిపరిచి ఉన్నత స్థాయి అధికారుల చేత శభాష్ అనిపించుకున్న తాసిల్దార్ కె.వి. గోపాలకృష్ణ ఎన్నిక ప్రక్రియకు ముందు తాసిల్దార్ కార్యాలయం శిథిలావస్థలో దర్శనమిస్తూ కార్యాలయం ప్రాంగణం మొత్తం అపరిశుభ్రతతో వ్యర్థాలతో ఉండేది. తాసిల్దారుగా గోపాలకృష్ణ బాధ్యతలు తీసుకున్న తర్వాత ముందుగా తన కార్యాలయాన్ని పూర్తిగా రూపురేఖలను మార్చి నామినేషన్ ప్రక్రియలు సమయములో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిపాలన అధికారి అభినందించేలా అందర్నీ ఆకట్టుకునేలా అద్భుతంగా తీర్చిదిద్దారు. మండల పరిధిలో చోటు చేసుకుంటున్న పలు అక్రమ కట్టడాలు కూల్చివేతలు చేపట్టి అక్రమ రేషన్ బియ్యం దందాకు పాల్పడుతున్న అక్రమార్కులపై చర్యలు చేపట్టి సహాసపరమైన సాహసాలతో తానే ఒంటరిగా లారీలను వెంటాడి వారిన్ని పట్టుకొని తాసిల్దార్ వృత్తికి వన్నె తెచ్చేలా రెవెన్యూ శాఖలో ఆణిముత్యముల అందరి నోట శభాష్ అనిపించారు.

ప్రభుత్వ వసతి గృహాలు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అతిసార విజృంభిస్తున్న నేపథ్యంలో పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం పురపాలక అధికారులు పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లో శానిటేషన్, మంచి నీటి వసతి పరిశీలన చేశారు. అదేవిధంగా తాగునీటి శాంపిల్స్ ను సేకరించి పరిశీలనకు పంపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు ఆర్. లలిత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాసులు, వీహెచ్ మేస్త్రి శ్రీకాంత్, ఉదయ్, సచివాలయ సిబ్బంది చైతన్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా ఎస్పీతో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ భేటీ

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్. సుబ్బరాయుడుతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ సోమవారం భేటీ అయ్యారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జిగా సుబ్బరాయుడు అదనపు బాధ్యతలు స్వీకరించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగ తం పలికారు. టాస్క్ ఫోర్స్ పనితీరు గురించి ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు వివరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి, స్మగ్లింగ్ అరికట్టడానికి తీసుకుంటున్న అంశాలు, విధులు గురించి తెలిపారు. ఈ భేటీలో డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యం: పులివర్తి నాని

ఆరోగ్యకర నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి

గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుకు సిమ్స్ సహకారం కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలంలోని వెంకటపతి నగర్ లో సోమవారం స్విమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో యంయల్ఏ నాని పాల్గన్నరు. వైద్యులు ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యం అవసరమైన వారిని గుర్తించి ఆసుపత్రికి రెఫర్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై నందున నియోజకవర్గంలోని అన్ని మండలాలలో వీలైనన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్న తన కోరికను మన్నించి చర్యలు చేపట్టిన స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ రవికుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరిని ఆరోగ్యకర నియోజకవర్గంగా రూపొందించటానికి అందరి సహకారం తీసుకొంటున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడానికి సిమ్స్ ఆస్పత్రి సహకారం కావాలన్నారు. ఎవరికైనా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అయితే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా తాను నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎప్పటికప్పుడు

పరిసరాల పారిశుధ్యం వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా ప్రతి ఒక్కరూ వైద్యులు చెప్పే సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరిక మేరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఆధునిక వైద్య యంత్రాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ సిమ్స్ నందు అవసరమగు చికిత్సలను పొంది ఆరోగ్యవంతులు కావాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొని పలు వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు.

ముందస్తు జాగ్రత్తలతో హెచ్ఐవి దూరం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ముందస్తు జాగ్రత్తలతో ప్రజలు హెచ్ఐవి భారిన పడకుండా ఉండొచ్చని కోర్ సంస్థ ప్రతినిధి సుమలత అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. హెచ్ఐవి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కోర్ సంస్థ సభ్యులు తులసి, హసీనా, విజయలక్ష్మి మరియు మండల మెడికల్ ఆఫీసర్లు కళ్యాణ్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో త్రాగడానికి మినరల్ వాటర్‌నే ఉపయోగించాలి

వైద్యాధికారి : డాక్టర్ మురళీకృష్ణ

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణం లోని హాస్టళ్లలో విద్యార్థులు త్రాగడానికి మినరల్ వాటర్ ని మాత్రమే ఉపయోగించాలని హాస్టల్ సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్ లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదులు, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలలో ముళ్లపొదలు, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని. అలాగే విద్యార్థులు తాగడానికి నాణ్యమైన మినరల్ వాటర్‌ని మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి చైతన్య ఎంపిక

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన త్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాలలో కడప జిల్లాలోని ఇడుపులపాయ కళాశాలకు కార్వేటి నగరం ఆర్కే ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివినపదవ తరగతి విద్యార్థి పి చైతన్య ఎంపికయ్యారు. ఆ విద్యార్థి ఎంపిక పట్ల మండల విద్యాశాఖ అధికారులు ఎం విజయకుమార్, మనోజ్ కుమారులు, అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ట్రిపుల్ ఐటీ లో ప్రవేశం పొందితే ఆరు సంవత్సరాలు పాటు ఉచితంగా విద్యను అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాల్ని విద్యార్థులు సద్దినాలు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ట్రిపుల్ ఐటీకి ఎంపిక

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రెడ్డి రాహుల్ ఈ సంవత్సరం ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు షంషీర్ తెలియజేశారు ఈ పాఠశాల నుండి ఒక విద్యార్థి ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం వెనుక ఉపాధ్యాయులు కృషి చాలా ఉందని తెలియజేశారు అలాగే విద్యార్థి తల్లిదండ్రులు మొదటి నుంచి ప్రోత్సహిస్తూ అండగా ఉన్నారని వారికి విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు గారు అభినందనలు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుంచి పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి అనేకమంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్స్ కు ఇప్పుడు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం సంతోషదాయకంని తెలియజేశారు. అంతేకాక ఈ సంవత్సరం నుంచి ప్రభుత్వం ఉన్నత పాఠశాల పలమనేరు సీబీఎస్సీ పాఠశాలగా ఎంపికైంది. ప్రభుత్వ పాఠశాలలలో చిత్తూరు జిల్లాలో సీబీఎస్ఈ పాఠశాలగా ఎంపికైన ఏకైక పాఠశాల పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అని ఈ అవకాశాన్ని పలమనేరులో ఉన్న తల్లిదండ్రులు వినియోగించుకుని తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్చాలని ఆయన తెలియజేశారు. పలమనేర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలకు కూడా ప్రవేశాలు ఉన్నాయని ప్రత్యేకంగా తెలియజేశారు. అంతేగాక పీఎం శ్రీ పథకానికి కూడా ఈ పాఠశాల ఎంపికైందని తెలియజేశారు ఈ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ మరియు ఎన్ సి సి అందు బాటులో ఉందని తెలియజేశారు.

చిత్తూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

అభినందన సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు పార్లమెంటు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును పలువురు ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికాలు హైదరాబాదులో ఘనంగా సత్కరించారు. చిత్తూరు ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొంది చట్టసభల్లో అడుగుపెట్టిన ప్రసాద్ రావు ను అభినందించారు. ఐఆర్ఎస్ అధికారిగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, ఆ పదవికే వన్నె తెచ్చి క్రమశిక్షణకు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ప్రసాదరావు ఆధునిక సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికాలు కొనియాడారు. చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకున్న చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రజలు అదృష్టవంతులు అన్నారు. ప్రసాద్‌రావు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని పదవులను అలంకరించాలని వారు కాంక్షించారు. అనంతరం చిత్తూరు ఎంపి మాట్లాడుతూ ప్రజల ఆశయానికి అనుగుణంగా నిస్వార్ధంగా సేవలందించినప్పుడే ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయగలమన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తనకు స్ఫూర్తి ప్రదాత అని ఆ మహనీయుని అడుగుజాడల్లో నడిచి, ప్రజలకు సేవ చేయాలన్నదే తన జీవిత సంకల్పం అన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా తన విధుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తానన్నారు. ఎంపీ అంటే ఎలా ఉండాలో తెలియచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచిన చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.

చతుర్మాస మహా యాగంలో ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామ సమీపం లోని దేవరకొండ నందు గల శివపార్వతుల గోశాల లో జరిగిన చాతుర్మాస హెూమ మహాయజ్ఞంలో మాజీ మంత్రి మరియు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి దంపతులు సోమవారం పాల్గొన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులతో ఈనెల 11 నుంచి 15 వరకు ఐదు రోజులపాటు లోక కళ్యాణార్థం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజతో పాటు దేవరకొండలో వెలసి ఉండు జలకన్టేశ్వర స్వామిని సైతం దర్శించుకుని పూజలు చేశారు. ఈ యాగం సోమవారం పరిసమాప్తి రోజు కావడంతో పలువురు ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ తో పాటు పూతలపట్టు నియోజకవర్గ టిడిపి నాయకులు యువరాజుల నాయుడు, జయప్రకాశ్ నాయుడు, టిడిపి రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ గ్రామంలోని సిజెఎఫ్ఎస్ భూములపై సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కారం చూపించి తమకు న్యాయం చేయాలని నిరుపేద దళిత రైతులు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నేలటూరు చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ కు ఫిర్యాదు చేసారు. పాశిం ఆర్ డీవో , తహశీల్దార్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరంజీవి మాట్లాడుతూ ఈ సమస్య ను టిడిపి గూడూరు నియోజకవర్గ నాయకులు తానంకి నానాజీ ని కలసి తెలపడం జరిగింది అన్నారు.

దొంగ అరెస్ట్

50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు, తిరుపతి, నెల్లూరు ఇతర జిల్లాలో. ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. పూతలపట్టు పోలీస్ స్టేషన్లో ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పూతలపట్టు ఇన్స్పెక్టర్ సుదర్శన ప్రసాద్ సిబ్బంది తో కలిసి ఆదివారం సాయంత్రం రంగంపేట క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నెల్లూరు జిల్లా, ముదివర్తి వారిపల్లి గ్రామానికి చెందిన ముసళ్ళ సందీప్, అను వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి పోలీసులును చూసి పారిపోతుండగా అతనిని చాకచక్యంగా పట్టుకొని అతను నడుపుతున్న పల్సర్ మోటార్ సైకిల్ కు సంబంధించిన పత్రాలు గురించి విచారించగా సదరు మోటార్ సైకిల్ పూతలపట్టు లో దొంగలించానని నేరం అంగీకరించారని తెలిపారు. అనంతరం పూతలపట్టు పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం తీసుకోని వెళ్లి సదరు వ్యక్తిని విచారించగా అతను మోటార్ సైకిల్స్ ను దొంగాలిస్తుంటాడని అతను దొంగలించిన మోటార్ సైకిల్స్ భాకరాపేట నందు నివాసము ఉండు అతని ఇంటివద్ద ఉన్నాయని తెలుపగా దాచిపెట్టిన మోటార్ సైకిల్ లను నివాసము వద్దకు వెళ్లి స్వాదీనము చేసుకొని పూతలపట్టు పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చినట్లు చెప్పారు. ముద్దాయి మోటార్ సైకిల్ లను గూడూరు, ఇందుకూరు పేట, నెల్లూరు రూరల్, భాకరాపేట, ఓజిలి, పీలేరు, తిరుపతి, పుల్లంపేట, శ్రీకాళహస్తి, పాకాల, పూతలపట్టు కాణిపాకం ప్రాంతాలలో దొంగతనం చేసేవాడని తెలిపారు. చోరీకి పాల్పడుతున్న ముద్దాయి అయిన ముసళ్ళ సందీపది నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మధవర్తిపాలెం. గ్రామంగా గుర్తించామని, అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం కందూరు నిమ్మనపల్లి కు మధ్య తొప్పన్న గారి పల్లి వద్ద ద్విచక్ర వాహనంపై పోతున్న యువకుడు చైతన్య (22)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని మృత్యువాత పడ్డారు. ఈ సమాచారంను సమీపంలోని పాదచారులు గుర్తించి సోమల పోలీసులు కు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసుల కథనం మేరకు తొప్పన్నగారి పల్లికి చెందిన ఆదినారాయణ కుమారుడు చైతన్య బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. అనంతరం వారి ఇంటికి వెళ్ళడానికి ఉదయం కందూరు నుండి బయలు దేరారని తెలియవచ్చింది. అనంతరం మార్గం మద్యంలో తొప్పన్న గారి పల్లి మలుపుల వద్ద ఉదయం వాహనం పై వెళుతూ ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొన్నట్లు స్థానికులు సమాచారం. ఈ సంఘటన పై గ్రామంలో చైతన్య మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. సోమల పోలీసులు ఎస్.ఐ. శివ శంకర, కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం రైటర్, బుద్ధ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

హెల్మెట్ పై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు: హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండని జూనియర్ సివిల్ జడ్జి లోక నాథం పేర్కొన్నారు. సోమవారం గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతం లో వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడు తుందో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తులు నా డాబాను కూల్చివేశారు

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి-రంగంపేట రహదారి నారాయణ కళాశాల సమీపంలో నేను నిర్వహిస్తున్న డాబాను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు జెసిబి తో కూలగొట్టారని ఈ సంఘటనలో స్థానిక శాసనసభ్యులు పులివర్తి నానికి గాని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కు ఎలాంటి సంబంధం లేదని డాబా యజమాని ప్రవీణ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాత్రి తాను విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో వస్తుండగా నా వంట మనుషులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా డాబా ను పడగొట్టారని తెలియజేయడంతో నేను రాత్రి డాబా వద్దకు వెళ్లి చూడగా చీకట్లో ఏమీ కనిపించలేదు. తిరిగి ఉదయం డాబా వద్దకు వెళ్లగా అక్కడ ఉండిన పాత్రికేయులతో పొరపాటుగా నేను వైఎస్ఆర్సిపి నాయకుడు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు నా డాబాను జెసిబితో కూలగొట్టినట్లు తెలియపరచాను. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. నా డాబాను నాకు చెందిన పూర్వ శత్రువులు కూల గొట్టినట్లు ఆయన తెలిపారు. ఉదయం అలా పాత్రికేయులతో ప్రకటన ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే నానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుకు క్షమాపణ చెపుతున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి ఆడిట్ కి వేళాయే..!

- మండలానికి చేరుకున్న ఆడిట్ బృందం
- నేటి నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీలు
- అక్రమార్కుల్లో మొదలైన ఆందోళన

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ఏడాది పాటు చేపట్టిన ఉపాధి హామీ పనులు తనిఖీలు చేసేందుకు ఆడిట్ బృందం మండలానికి చేరుకుంది. మంగళవారం నుంచి ఎస్ఆర్పి వెంకయ్య నేతృత్వంలో ఆయా గ్రామాల్లో డీఆర్పీలు, ఆడిట్ బృందం సభ్యులు విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నారు. ఆడిట్ కి సంబంధించి సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సమావేశం జరిగింది. ఇప్పటికే ఉపాధి సిబ్బంది నుంచి ఆడిట్ బృందం రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. ఆ మేరకు ఆడి ప్రారంభం కానుంది.

వణికిపోతున్న అక్రమార్కులు

ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసిపి నేతలు తన అనుయాయులను 2019లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించుకున్నారు. అక్కడితో మొదలైన అవినీతి, అక్రమాలు కోకొల్లలు. యంత్రాలకు పని చెప్పి.. కూలీల పేరుట బిల్లులు రాబట్టి.. అమాయకులు, రైతులు, కూలీలను మభ్యపెట్టి అందినకాడికి దోచుకున్నారు. అప్పటి వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీతో అంటకాగిన అధికారులు, సిబ్బంది అక్రమార్కులకు పూర్తి సహాయ సహకారాలు అందించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న వైసీపీ నేతలకు అధికారులు తొత్తులుగా వ్యవహరించారని ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి నేతలు బాహాటంగానే విమర్శించారు. దానికితోడు ఎన్నికలప్పుడు గ్రామ స్థాయిలో ఖర్చులన్నీ వైసీపీ తరఫున ఫీల్డ్ అసిస్టెంట్లే స్వయంగా ఖర్చు పెట్టారన్న వాదనలు లేకపోలేదు. అందుకు సంబంధించిన సాక్షాలను సోషల్ మీడియాలో నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అప్పట్లో ఆ విషయాన్ని అధికారులు అంతగా పట్టించుకోలేదు. కాగా ప్రభుత్వం మారిన వెంటనే మండలానికి చెందిన ఐదు మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలకు రాజీనామా చేశారు. అయితే అప్పట్లో చేపట్టిన బిల్లులకు సంబంధించి అక్రమాలు స్థానికులు ఆడిట్ బృందంకి ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. దీంతో అక్రమాలకు పాల్పడిన సిబ్బందితోపాటు సహకరించిన అధికారుల్లో సైతం దడ మొదలైంది. ఎంతమంది అక్రమాలు బయటపడతాయో, ఎవరిపై వేటుపడుతుందోనన్న ఆందోళన ఉపాధి హామీ సిబ్బందిలో కనిపిస్తోంది.

విద్యుదాఘాతంతో మహిళ మృతి..

మామిడి తోటలో కంచెకు అమర్చిన విద్యుత్‌తో రెండు శునకాలు, ఒక కోతి సైతం దుర్మరణం

విశాలాంధ్ర-వి.కోట: మండలం పరిధిలోని యాలకల్లు పంచాయతీకి చెందిన కపట్ల బండ గ్రామంలో సోమవారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సమీపంలో మామిడి తోటకు ఉన్న కంచకు విద్యుత్ సరఫరా కావడంతో అదే గ్రామానికి చెందిన అహ్మద్ జాన్ భార్య అసిఫా (35) అనే మహిళ మృతి చెందింది. మృతురాలు ఆసిఫా ఇంటి వెనక స్నానాల గదికి వెళ్లి వస్తుండగా ఇంటికి ఆనుకొని ఉన్న మామిడితోట కంచె వల్ల విద్యుతా ఘాతం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా అదే కంచెకు తగిలి రెండు సునకాలు, ఓ కోతి సైతం బలయ్యాయి. . తోటకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మోటారుకు సంబంధించిన స్టార్టర్ కంచెకు అమర్చి ఉండటంతో విద్యుత్ సర్ఫర్ నట్లు తెలుస్తోంది. వీకోట కు చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షులు సి చక్రపాణి నాయుడు కు చెందిన మామిడి తోటలో ఆదివారం సైతం మామిడికాయలు కోసేందుకు కూలీలు వచ్చి వెళ్ళినట్లు స్థానికులు తెలిపారు. సోమవారం ఉదయం సైతం కాయలను దించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో కంచెకు విద్యుత్ సరఫరా జరిగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కాగా మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక అర్బన్ సీఐ ఎస్. లింగప్ప, ఎస్సై ఇ.బాబులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నూతన ఎస్పీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బరాయుడు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎస్పీ శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుబ్బరాయుడు తిరుపతి జిల్లా ఎస్పీగా రావడం శుభ పరిణామన్నారు ఈ కార్యక్రమంలో పుత్తూరు మునిసిపల్ కౌన్సిలర్ కెనడి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బలి బండి కూడు ఉత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం బలి బండి కూడు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బక్కాసురునికి బండి కూడు తీసుకువెళ్లి, బక్కాసురుని భీముడు సంహరించే ఘట్టాన్ని హరికథా నాట్యమయూరి రెడ్డెమ్మ భాగవతారిణి భక్తులకు కనులకు కట్టినట్లుగా కథ కాలక్షేపం చేయడం జరిగింది. దీంతో సాయంత్రం భీముని వేషదారుడు ఎడ్ల బండిపై బకాసురునికి బండి కూడు తీసుకెళ్లే ఘట్టాన్ని వీక్షించేందుకు పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో భారత మిట్ట జన సంద్రంగా మారింది. ఈ క్రమంలో భాగంగా గ్రామంలో మొక్కులున్న భక్తులు కూడా ఎడ్ల బండ్లతో ఆలరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా విశ్వబ్రాహ్మణులు వ్యవహరించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ కమిటీ సభ్యులు వ్యవహరించారు. అంతకు ముందు ఆలయం మూల విటార్కు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. అనంతరం అమ్మవారి ఉత్సవ మూర్తిని పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు. విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి పుర వీధుల్లో మేళ తాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ

కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుని పోకల సోమనాథ్.. ఆలయ కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్, బాబురెడ్డి, క్రిష్ణయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణికి సోమవారం తిరుపతి పార్లమెంటు ఎస్టీ విభాగం అధ్యక్షులు సుబ్బయ్య శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెలగపూడి సచివాలయంలో గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంటు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని సుబ్బయ్య శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అన్నారు. స్థానిక సరస్వతీ భాయి మున్సిపల్ హైస్కూల్ లో సోమవారం పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎస్ఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం కష్టతరమేమి కాదన్నారు. అందుకు తగ్గ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ అవకాశం ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు కూడా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జ్యోతి డే

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ ఎన్. బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 89వ జ్యోతి డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో గల దివంగత విద్యా ప్రదాత పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి విగ్రహానికి కళాశాల సంచాలకులు డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యాసంస్థలకు బీజం వేసిన రోజును జ్యోతి డే గ ప్రతి సంవత్సరం జూలై15వ తేదీన జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.89 సంవత్సరాల క్రితం పూరిగుడిసెలో రాత్రి పాఠశాలతో ప్రారంభమై ఈరోజు అంచలంచెలుగా ఎదిగి ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థలుగా అభివృద్ధిచెంది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి అన్నారు.వేలాదిమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించిన మహనీయుడు ఎన్.బి.కే.ఆర్ అని కొనియాడారు. నాడు ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు భారత ప్రభుత్వం అందచేసిందని తెలిపారు.నేడు ఆ సంస్థలో భాగమైన ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల తమ కరెస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయస్థాయి విద్యాసంస్థలతో పోటీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో ముడి సరుకుల పరిశోధనకు ప్రత్యేక ల్యాబ్

- టీటీడీ ఈవో శ్యామల రావు

విశాలాంధ్ర-తిరుమల: శ్రీవారి దర్శనార్థం వేలాదిగా తిరుమలకు వస్తున్న భక్తులకు టీటీడీ అందిస్తున్న అన్న ప్రసాదాల ముడి సరుకుల నాణ్యతా పరిశీలనకు టీటీడీ ప్రత్యేక లేబొరేటరీని నెలకొల్పనుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ వారి సహకారంతో మరింత నాణ్యతతో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈవో అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా) సహకారంతో తిరుమలలోఅత్యాధునిక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో సోమవారం ఎఫ్ఎస్ఎస్ఏఐ, టీటీడీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలకు విచ్చేసే భక్తులకు అందించే ఆహార పదార్థాలలో వినియోగించే ముడి సరుకులను వివిధ టెండర్ల ద్వారా టీటీడీ కొనుగోలు చేస్తోందన్నారు. వీటి నాణ్యతను పెంచేందుకు అత్యాధునికమైన పరిశోధన కేంద్రంను ఎఫ్ఎస్ఎస్ఏఐ సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీటీడీ కొనుగోలు చేస్తున్న వివిధ ముడి సరుకులు అత్యంత నాణ్యతతో ఉండడానికి గాను, వాటిని పరిక్షించేందుకు తిరుమలలో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ లేబరటరీ (ఆహార ప్రయోగశాలలో) మరింత పారదర్శకంగా నాణ్యతను పరిశీలించేందుకు వీలవుతుందన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న జల ప్రసాదం యొక్క నాణ్యత, వంటశాలలలను ఎప్పటికప్పుడు పరీక్షించడం జరుగుతోందన్నారు. ముడి సరుకుల కొనుగోలుకు సంబంధించి ఎస్ఓపిని తయారు చేయాలని జేఈవోను ఆయన కోరారు. భక్తులకు అందించే అన్న ప్రసాద భవనంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలో ప్రత్యేకంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని జేఈవోను ఆదేశించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమల వర్ధన్ రావు ఆదేశాల మేరకు, ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు ఈ సందర్భంగా తిరుమలలో భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాలు, జల ప్రసాదం తదితర అంశాలపై జాగ్రత్తలను, అదేవిధంగా నాణ్యత పెంచడానికి అవసరమైన సూచనలను ఈవోకు వివరించారు. ఈ సమావేశంలో జేఈవో గౌతమి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అండ్ ఫాస్ట్ ట్రాక్ నోడల్ అధికారి రవీంద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి బాలు నాయక్, టీటీడీ సిఈ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

ఒకరు మృతి మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: తిరుపతి నుండి నాగలాపురానికి ద్విచక్ర వాహనం వెళ్తున్న దంపతులను ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో భార్య మృతి చెందగా భర్తకు గాయాలైన ఘటన సోమవారం నారాయణ వనం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సోమవారం ఉదయం తిరుపతి నుండి నాగలాపురానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై భాను (26) ఆమె భర్త హేమంత్ వెళ్తుండా అదే సమయంలో చెన్నై నుండి బళ్లారికి వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి వీరిని ఢీకొట్టింది. ఈ ఘటనలో భాను అక్కడికక్కడే మృతిచెందగా హేమంత్‌కు గాయాలయ్యాయి. గాయపడిన హేమంత్‌ను 108లో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భాను, హేమంత్ దంపతులకు సంవత్సరం వయస్సు గల పాప ఉన్నట్లు బంధువులు తెలిపారు.

సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలి

గూడూరు నియోజక వర్గ రైతు సంఘం కన్వీనర్ సి.వి.ఆర్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తున్న మండల సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని గూడూరు నియోజక వర్గ రైతు సంఘం కన్వీనర్ సి.వి ఆర్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ, రైతు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడమర గూడూరులోని సర్వే నెం. 520/ఎ-1బి సబ్-డివిజన్లో జరిగిన అక్రమాలపై విచారణ చేసి మండల సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండల సర్వేయర్ సబ్-డివిజనల్ చేసే సమయంలో రెవిన్యూ రికార్డులు 1బి, అడంగల్ పరిశీలించకుండా సర్వేయర్ తన విధులలో నిర్లక్ష్యం వహించి ఉద్దేశపూర్వకంగా సబ్-డివిజన్లో అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా (ప్రైమాఫేసి) రికార్డుల్లో కనిపిస్తోందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి, శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్ ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు చంద్రయ్య నారాయణ, రైతు సంఘం నాయకులువిజయ్, కోటయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు..

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నేరాలు జరగకుండా కట్టుదిట్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు అన్నారు.తిరుపతి రూరల్ (ముత్యాలరెడ్డిపల్లి) పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఎలక్షన్స్ కు సంబంధించి రిపోర్ట్ అయినా కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ కౌంటర్, పోలీస్ స్టేషన్లోని ఇతర గదులు, పరిసరాలను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సీఐ రామయ్య, తిరుపతి రూరల్ సీఐ తమీం అహ్మద్, ఎస్సై అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెంగలాపురం శీను మృతికి ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర-పుంగనూరు: సీనియర్ జర్నలిస్టు చెంగలాపురం శ్రీనివాస్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జర్నలిస్ట్ యూనియన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ టి. జనార్దన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనివాస్ గతంలో జర్నలిస్ట్ యూనియన్ లో కీలక నేతగా పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తనతో పాటు పలు ఉద్యమాల్లో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. ఆయన మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీవ్రమైన లోటని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నూతన ఒరవడి

విశాలాంధ్ర – చిత్తూరు : జిల్లాకలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ నూతన ఒరవడి శ్రీకారం చుట్టారు. సమస్య పరిష్కారం కోసం వస్తున్న ప్రజల సమస్యలను వినూత్న రీతిలో అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు. కలెక్టర్ నేరుగా అర్జీదారుని చేతికి తన ఫోన్ ను ఇచ్చి క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడిస్తున్నారు. కలెక్టర్ ఫోన్‌తో నేరుగా అర్జీదా రులతో మాట్లాడిస్తుండడంతో క్షేత్రస్థా యిలోని అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతు న్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అమలు చేస్తున్న ఈ నూతన ఒరవడిని ప్రజలు ప్రశంసిస్తున్నారు.. సమస్యలు పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారులు జిల్లా కలెక్టర్ కార్యాల యానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల వద్ద నుంచి వినతలు స్వీకరించి మండల స్థాయి అధికారులతో నేరుగా తన ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.

బడి కోసం తిప్పలు...

బస్సులు లేవు... ఆటోలే దిక్కు
పరిమితికి మించి ఆటోలో విద్యార్థులు
పొంచి ఉన్న ప్రమాదం
చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

విశాలాంధ్ర – దొరవారిసత్రం : బడి కోసం విధ్యార్థులు పరుగులు తీయక తప్పడం లేదు.ప్రభుత్వాలు మారిన,అధికారులు మారుతున్న పల్లే ప్రాంత విధ్యార్థులకు కష్టాలు మాత్రం మారడం లేదు.సొంత గ్రామాలు 1నుండి 5 వతరగతి పూర్తి అవ్వడంతో పై చదువులకు అక్కడ నుండి మరోక గ్రామాలల్లో ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి సరైనా రవా ణా వసతులు లేకపోవడం కొందరి విధ్యార్థుల భవిష్యతులకు శాపంగా మారుతుంది. బడి కోసం మోటర్ సైకిల్,ఆటోలో ప్రయాణిస్తూ తిప్పలు పడుతున్నారు.ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి లక్షలాది రూపాయిల నిధులు కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయి.ప్రతి విధ్యార్థి చదువుకోవాలని అధికారులు సతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.అయితే ఒక్క ప్రాంతం నుండి మరోక ప్రాంతానికి వెళ్లడానికి సరైనా వసతులు లేక విధ్యార్థులు బడిబాట మానేస్తున్నారు.మరికొందరు ఆటోలో ప్రయాణాలు నిరంతరం గడంగా మారుతుంది.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక, పొలిరెడ్డిపాళ్లెం,నెలబల్లి,ఏకోల్లు,శ్రీధనమల్లి,నేలపట్టు,తనయాలి,బుదూరూ తదితర గ్రామాలలు నుండి అధిక సంఖ్యలో 6 వతరగతి నుండి ఇంటర్ వరకు విధ్యార్థులకు మావిళ్లపాడు గ్రామం సమీపంలో ఉన్న ఆదర్శపాఠశాలకు విధ్యార్థులు వస్తున్నారు.వీరికి ఎలాంటి బస్సు సౌకర్యం లేకపోవడంలో ఆటోలో నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. దీనికి తోడు ఆటో నడిపే వారు పరిమితి మించి అధ్యకంగా ఆటోలు విధ్యార్థులను తీసుకోని వస్తున్నారు.అదే విధంగా తల్లంపాడు, ఏకోల్లు, శ్రీధనమల్లి,పూలతోట,ఉచ్చూరు గ్రామాల్లో ఉన్న జిల్లా ఉన్నత పాఠశాలకు చుట్టు పక్కలా గ్రామాల్లో ఉన్న వారు వెళ్లడానికి నానా తిప్పలు పడుతూ పాఠశాలకు పరగులు తీస్తున్నారు.మరి కోందరు అందులో ముఖ్యంగా బాలికలు 5 వరతరగతితోనే పాఠశాలకి మూనేస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోవాలని పలువరు కోరుతున్నారు.

పరిమితి మించి ఆటోలో ప్రయాణీకులు....? : పాఠశాలలకు ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో దీనినే ఆసరా తీసుకున్న ఆటో వారు వారి ఇష్టరాజ్యంగా రేట్లును పెంచి పరిమితి మించి అధిక సంఖ్యలో విధ్యార్థులను ఆటోలో తరలిస్తున్నారు.మరికోందరు అయితే ఒక్కోక ఆటోలో 15 నుండి 20 వరకు ఎక్కించుకుంటు అతి వేగంగా వెళుతున్నారు.దొరవారిసత్రం మండలంలోని మావిళ్లపాడు,తల్లంపాడు గ్రామాలల్లో సమీపంలో ఉన్న పాఠశాలకు పదుల సంఖ్యలో ఆటోలలో విధ్యార్థులు వస్తున్నారు.ప్రభుత్వం విధ్యార్థుల కోసం ఎలాంటి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం విధ్యార్థులకు బడి వెళ్లడానికి తిప్పలు తప్పడం లేదు.దీనికి తోడు తరుచుగా జరిగే ఆటో ప్రమాదాలతో గ్రామాలోని విధ్యార్థుల తలిదండ్రులు గుప్పిట్లో ప్రాణం పెట్టుకుని పిల్లలని బడులకు పంపుతున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

మంచు మోహన్ బాబును కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం, ఏ రంగంపేట సమీప ంలోని ఎం.బి.యు వ్యవస్థాపకులు, ప్రముఖ సినిమా హీరో మంచు మోహన్ బాబుని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. మోహన్ బాబు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నాని విద్యానికేతన్ లోని మోహన్ బాబు నివాసంలో కలిశారు. మోహన్ బాబు ఎమ్మెల్యే నానికి శాలువా కప్పి పుష్పగుచ్చం అం దించి ఆహ్వానించారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొంత సమయం పిచ్చపాటి మాట్లాడుకున్నారు. ఇరువురు కలిసి అల్పాహారం స్వీకరించారు. ఎన్నో ఆటుపో ట్లకు తట్టుకొని ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో సంతోషకరమని మోహన్‌బాబు అన్నారు. చంద్రగిరి అభివృద్ధికి సహకార అందించాలని ఎమ్మె ల్యే నాని మోహన్ బాబును కోరారు. సామాజిక సేవలో తాను ఎప్పు డూ ముందు ఉంటానని చంద్రగిరి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మోహన్ బాబు ఎమ్మెల్యే నానికి మాటిచ్చారు.

అత్యాచార నిందితులకు ఉరిశిక్షే సరైంది

పసికందుపై అత్యాచారం సభ్యసమాజానికి సిగ్గుచేటు
వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలి
– ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి సి.ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర – తిరుపతి : పసికందులు, పిల్లలపై అత్యాచారానికి పాల్పడే నేరస్తులకు ఉరి శిక్షే సరైన శిక్షని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ,ప్రవీణ్ కుమార్ అన్నారు. రామభద్రపురం మండలం జన్నివలస గ్రామంలో సంభవించిన 5 నెలల పసికందుపై అత్యాచార సంఘటన సభ్య సమాజంసిగ్గుతో, అవమానంతో తలదించుకునే సంఘటన అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత రెండు వారాలు నుంచి వరుసగా చిన్నారులపై అత్యాచారులు పెరిగిపోవడం సిగ్గుచేటని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు . అత్యాచారానికి పాల్పడిన వారికి ఉరి శిక్ష వేయాలన్నారు.ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనతో భయపడు తున్నారన్నారు. పిల్లల , మహిళలు మీద అత్యాచారం చేసిన వారు ఎంతటివారికైనా ,ఏ స్థాయి వారికైనా మరణ శిక్ష విధించేలా చట్టాలు ఉండాల న్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్‌ల ద్వారా కాలయాపన లేకుండా త్వరిత గతిని శిక్షలు పడేలా చేయాలన్నారు. బాలికలను లైంగిక వేధింపుల కు గురిచేయాలన్న ఆలోచన చేయా లంటేనే భయపడేలా చట్టాలు ఉండాలన్నారు. బాలికలను ఎదగనువ్వకుండా చదవనివ్వ కుండా చేసే ప్రతి సంఘటన తీవ్రమైందేనని అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి నప్పుడే ఆడపిల్లలకు భద్రత కల్పించినవారం అవుతామని ఇటీవల సమాజంలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగి పోతున్నాయని శిక్షలు మాత్రం నామమాత్రంగా విధిస్తున్నారని ఆందోళనవ్యక్తంచేశారు. మిస్సింగ్ కేస్ ఛేదించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అత్యాచారాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఓం రాజ్, నగర్ నాయకులు శివాని ,గ్రేస్, సురేష్, నాయక్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై సంచలన కథనాలతో నిరంతర పోరాటం చేస్తున్న
విశాలాంధ్ర దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి,
పాత్రికేయులకు, 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
విజయభాస్కర్ మెడికల్స్ & ఫ్యాన్సీ
మందుల షాపు
డోర్ నెం.6-615, బాబు అగ్రహారం, శ్రీకాళహస్తి - 517644, తిరుపతి జిల్లా
ప్రొప్రైటర్
పి.కార్తిక్ రెడ్డి
సెల్: 9948454725

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల,
రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం
బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9490952134